Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 25] AMARAVATI, MONDAY, 22nd JULY, 2019.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd July, 2019.

## L. A. BILL No. 25 of 2019

**A BILL TO PROVIDE RESERVATION IN NOMINATED WORKS CONTRACTS & SERVICE CONTRACTS FOR ECONOMIC UPLIFTMENT FOR BCs, SCs, STs AND MINORITIES FOR MATTERS CONNECTED THEREWITH OR INCIDENTIAL THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India, as follows:

Short title, Extent and Commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh (50 Percent Reservation to BCs, SCs, STs and Minorities in Works Contracts & Service Contracts given on nomination) Act, 2019.

(2) It extends to the whole of the State of Andhra Pradesh.

(3) It shall come into force on such date as the State Government may, by notification in the Andhra Pradesh Gazette, appoint:

Definitions.

2. In this Act, unless the context otherwise requires, -

(a) "Administrative Departments" mean all the Departments working under the administrative control of the Government of Andhra Pradesh.

(b) "Engineering Departments" mean all the Engineering wings attached to the Administrative Departments functioning under the control of Government of Andhra Pradesh.

(c) "Backward Classes" mean the class or classes of people other than the Scheduled Castes and the Scheduled Tribes, who are socially and educationally backward, as may be notified by the Government of Andhra Pradesh in the State Gazette, from time to time.

(d) "Minority", for the purposes of this Act, means a community notified as such by the Central Government;

(e) "Nominated Works" mean any civil work or service, which is given on nomination, by any Department functioning under the administrative control of the Government of Andhra Pradesh.

(f) "Scheduled Castes and Scheduled Tribes" shall have the meanings assigned to them respectively under clause (24) and clause (25) of article 366 of the Constitution;

Reservation. **3.** (1) There shall be 50 Percent Reservation to BCs, SCs, STs and Minorities in all Works Contracts and Services Contracts,given on nomination basis (Nomination Works) by all the Engineering Departments and the Administrative Departments, working under Government of Andhra Pradesh.

(2) There shall be a minimum of 50% reservation for women out of the reservation earmarked for BCs, SCs, STs and Minorities in their respective reservations in the Works Contracts and the Services Contracts.

Earmarking **4.** The 50% reservation to BCs, SCs, STs and Minorities in Works Contracts /Services Contracts given on nomination basis (Nomination Works)shall be apportioned as follows:

| **Sl. No.** | **Category** | **Percentage of Reservation** |
|---|---|---|
| 1 | BCs & Minorities | 29% |
| 2 | SC | 15% |
| 3 | ST | 6% |
| | **TOTAL** | **50%** |

Nodal Agency.

**5.** (1) The ENC (PR) shall be the Nodal Agency, at the State level, for the purpose of implementation of reservation in all Works Contracts given on nomination basis (Nomination Works). Any works to be given on nomination basis shall be informed to the ENC (PR). The ENC (PR) shall submit monthly reports to all the Welfare Departments, in this regard. At District level, the District Collectors are responsible for the implementation of reservation in all Works Contracts.

(2) The General Administration Department shall be the Nodal Agency for the implementation of reservation in all Services Contracts given on nomination basis, at State level. Any Department proposing a Services Contract to be given on nomination basis, shall inform the General Administration Department and the General Administration Department will monitor the implementation of reservation policy in those Services Contracts and will send monthly reports to all the Welfare Departments. At District level, the District Collectors are responsible for the implementation of reservation in all Services Contracts.

Protection of actions taken in good faith.

**6.** No suit or other legal proceedings shall lie in any Court against the Institution, or against any authority, officer or employee of the Institution or against any person or body or persons acting under the order or direction of any authority or officer or employee of the Institution for anything which is in good faith done, or intended to be done in pursuance of the Act.

Power to remove difficulties.

**7.** (1) If any difficulty arises, in giving effect to the provisions of the Act, the Government may, by order, make such provisions, not inconsistent with the provisions of the Act, as appear to them to be necessary or expedient for removing the difficulty:

Provided that no such order shall be made after the expiry of two years from the commencement of the Act.

(2) Every order made under this section shall as soon as may be after it is made, be laid before each house of the State Legislature.

Act to override the other laws.

**8.** Unless otherwise expressly provided in this Act, the provisions of this Act and of any orders and rules made there under shall have effect, notwithstanding anything inconsistent therewith contained in any other law for the time being in force or any instrument having effect by virtue of such law.

Power to make rules.

**9.** (1) The Government may, by notification, make rules for carrying out all or any of the purposes of this Act.

(2) Every rule made under this Act shall, immediately after it is made, be laid before the Legislature of the State, if it is in session and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions and if, before the expiration of the session in which it is so laid or the session immediately following the Legislature agrees in making any modification in the rule or in the annulment of the rule, the rule shall, from the date on which the modification or annulment is notified, have effect only in such modified form or shall stand annulled as the case may be so, however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

## STATEMENT OF OBJECTS AND REASONS

The Government is committed to the up-liftment of Backward Classes, Scheduled Castes, Scheduled Tribes and Minorities economically and thereby, socially. It is the Government's commitment to the people of Andhra Pradesh to provide equal or more opportunities to BCs, SCs, STs and Minorities in line with the objectives of the Constitution of India.

The Government strongly feels that the lack of opportunities is the basic reason for the economic backwardness of these Communities. Therefore, providing opportunities in all possible ways to these Communities is the foremost priority of the Government.

Hence, the Government provides 50% reservation to the above mentioned Classes in Works Contracts and Services Contracts which are given on nomination basis so that there will be an upward push economically for these sections of the Society.

Therefore, this Bill.

**M. SANKARANARAYANA,**
MINISTER FOR BACKWARD CLASSES WELFARE.

## MEMORANDUM UNDER DELEGATED LEGISLATION

Clauses 1(3) and 7 and 9 of the Bill authorizes the Government to issue notifications or to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act. All such rules so made or notifications issued which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the Legislature of the state and will be subject to any modifications made by the state Legislature. The above provisions of the bill regarding Delegated Legislation are thus of normal type and are mainly intended to cover matters of procedure.

**M. SANKARANARAYANA,**
MINISTER FOR BACKWARD CLASSES WELFARE.

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh (50% Reservation to BCs, SCs, STs and Minorities in Works Contracts and Service Contracts given on nomination) Act, 2019, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**M. SANKARANARAYANA,**
MINISTER FOR BACKWARD CLASSES WELFARE.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/C).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, జూలై 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 25వ శాసనసభ బిల్లు

**బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకుల ఆర్థికాభ్యుదయము కొరకు నామనిర్దేశిత పనుల కాంట్రాక్టులు మరియు సర్వీసు కాంట్రాక్టులలో రిజర్వేషను కల్పించుటకు మరియు అందుకు సంబంధించిన లేక ఆనుషంగికమైన విషయముల కొరకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1\. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (నామనిర్దేశంపై ఇచ్చిన పనుల కాంట్రాక్టులు మరియు సర్వీసు కాంట్రాక్టులలో బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషను) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతటికిని విస్తరించవలెను.

(3) ఇది, రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2\. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

(ఏ) "పరిపాలక శాఖలు" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలక నియంత్రణ క్రింద పనిచేయుచున్న శాఖలు అని అర్థము.

(బి) "ఇంజనీరింగు శాఖలు" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నియంత్రణ క్రింద పనిచేస్తున్నట్టి పరిపాలక శాఖలకు అనుబంధము చేయబడిన అన్ని ఇంజనీరింగు విభాగములు అని అర్థము.

(సి) "వెనుకబడిన తరగతులు" అనగా ఆయా సమయములందు రాష్ట్ర గెజెటులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే అధిసూచించబడునట్టి సామాజికముగా మరియు విద్యాపరముగా వెనుకబడిన అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు కానట్టి తరగతి లేదా తరగతులకు చెందిన ప్రజలు అని అర్థము.

(డి) "అల్ప సంఖ్యాక" అనగా ఈ చట్టపు ప్రయోజనముల నిమిత్తము కేంద్ర ప్రభుత్వముచే ఆ విధముగా అధిసూచించబడిన సామాజిక వర్గము అని అర్థము.

(ఇ) "నామనిర్దేశిత పనులు" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిపాలక నియంత్రణ క్రింద పనిచేస్తున్నట్టి ఏదేని శాఖచే నామనిర్దేశంపై ఇవ్వబడిన ఏదేని సివిలు పని లేదా సేవ అని అర్థము.

(ఎఫ్) "అనుసూచిత కులములు మరియు అనుసూచిత జనజాతులు" సంవిధానములోని 366వ అనుచ్ఛేదపు ఖండము (24) మరియు ఖండము (25) క్రింద వరుసగా వాటికి ఒసగబడిన అర్థములనే కలిగియుండవలెను.

రిజర్వేషన్.

3. (1) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము క్రింద పనిచేస్తున్నట్టి అన్ని ఇంజనీరింగు శాఖలు మరియు అన్ని పరిపాలక శాఖలచే నామనిర్దేశ ప్రాతిపదికపై (నామనిర్దేశ పనులు) ఇచ్చిన అన్ని పనుల కాంట్రాక్టులు మరియు సర్వీసు కాంట్రాక్టులలో బిసిలు, ఎస్‌లు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషను ఉండవలెను.

(2) పనులు కాంట్రాక్టులు మరియు సర్వీసు కాంట్రాక్టులలోని ఆయా రిజర్వేషనులలో బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు కేటాయించిన రిజర్వేషను నుండి మహిళలకు కనిష్టముగా 50 శాతం రిజర్వేషను ఉండవలెను.

కేటాయింపు.

4. నామనిర్దేశ ప్రాతిపదికపై (నామనిర్దేశ పనులు) ఇచ్చిన పనుల కాంట్రాక్టులు/సర్వీసు కాంట్రాక్టులలో బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషనును ఈ క్రింది విధముగా పంపకం చేయడమయినది.

| వరుస సంఖ్య | వర్గము | రిజర్వేషన్ శాతము |
|---|---|---|
| 1. | బిసిలు, మరియు అల్పసంఖ్యాకులు | 29 శాతము |
| 2. | ఎస్.సిలు | 15 శాతము |
| 3. | ఎస్.టిలు | 6 శాతము |
| | **మొత్తము** | **50 శాతము** |

నోడల్ ఏజెన్సీ.

5. (1) నామనిర్దేశ ప్రాతిపదికపై (నామనిర్దేశ పనులు) ఇచ్చిన అన్ని పనుల కాంట్రాక్టులలో రిజర్వేషనును అమలుచేయు నిమిత్తము రాష్ట్ర స్థాయిలో ఇఎన్‌సి (పిఆర్) నోడల్ ఏజన్సీగా ఉండవలెను. నామనిర్దేశ ప్రాతిపదికపై ఈయవలసి ఉన్న ఏవేని పనులను ఇఎన్‌సి (పిఆర్)కు తెలియజేయవలెను. ఇఎన్‌సి (పిఆర్) ఈ విషయంలో అన్ని సంక్షేమ శాఖలకు నెలవారీ నివేదికలను పంపవలెను. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు, అన్ని పనుల కాంట్రాక్టులలో రిజర్వేషను అమలుకు బాధ్యత వహించెదరు.

(2) రాష్ట్ర స్థాయిలో నామనిర్దేశ ప్రాతిపదికపై ఇచ్చిన అన్ని సర్వీసు కాంట్రాక్టులలో రిజర్వేషను అమలుకు సాధారణ పరిపాలన శాఖ నోడల్ ఏజెన్సీగా ఉండవలెను. నామనిర్దేశ ప్రాతిపదికపై ఈయవలసి ఉన్న ఒక సర్వీసు కాంట్రాక్టును ప్రతిపాదించే ఏదేని శాఖ సాధారణ పరిపాలన శాఖకు తెలియజేయవలెను మరియు సాధారణ పరిపాలన శాఖ అట్టి సర్వీసు కాంట్రాక్టులలో రిజర్వేషను విధాన అమలును మానిటర్ చేయును మరియు అన్ని సంక్షేమ శాఖలకు నెలవారీ నివేదికను పంపించును. జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్లు, అన్ని సర్వీసు కాంట్రాక్టులలో రిజర్వేషను అమలుకు బాధ్యత వహించెదరు.

సద్భావముతో చేసిన చర్యలకు రక్షణ.

6. ఈ చట్టము ననుసరించి సద్భావముతో చేసిన లేక చేయుటకు ఉద్దేశించిన దేనికైనను ఏదేని సంస్థ పైనా లేదా ఏదేని ప్రాధికార సంస్థ, అధికారి లేదా సంస్థ ఉద్యోగిపైనా లేదా ఏదేని ప్రాధికార సంస్థ లేదా సంస్థ అధికారి లేక ఉద్యోగి ఉత్తరువు లేదా ఆదేశము క్రింద వ్యవహరించే ఎవరేని వ్యక్తి లేక నికాయము లేక వ్యక్తులపైనా ఏ న్యాయస్థానములోనూ ఎట్టి దావా లేక ఇతర శాసనిక చర్యలు ఉండరాదు.

7. (1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఏవేని చిక్కులు ఉత్పన్నమైనచో ప్రభుత్వము, ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేని సదరు చిక్కులను తొలగించు నిమిత్తము అవసరమని లేదా ఆవశ్యకమని తమకు తోచునట్టి నిబంధనలను ఉత్తరువు ద్వారా చేయవచ్చును: చిక్కులు తొలగించుటకు అధికారము.

అయితే, ఈ చట్టము ప్రారంభమైన రెండు సంవత్సరములు గడచిన తరువాత అట్టి ఏ ఉత్తరువును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువును అది చేయబడిన వెన వెంటనే రాష్ట్ర శాసనమండలి ప్రతి సదనము సమక్షమున ఉంచవలెను.

8. ఈ చట్టములో ఇతర విధముగా స్పష్టముగా సమకూర్చబడిననే తప్ప, ఈ చట్టపు నిబంధనలు, ఏవేని ఉత్తరువులు మరియు అందు చేయబడిన నియమములు, ప్రస్తుతము అమలునందున్న ఏవేని ఇతర శాసనములో లేదా అట్టి శాసనము వలన ప్రభావము కలిగిన ఏదేని పత్రములో ఉన్నప్పటికిని ప్రభావమును కలిగివుండును. చట్టము ఇతర శాసనములను అధిగమించుట.

9. (1) ప్రభుత్వము, అధిసూచన ద్వారా, ఈ చట్టము యొక్క అన్నీ లేదా ఏవేని కొన్ని ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పుచేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## ఉద్దేశాలు - కారణాలు

ప్రభుత్వము వెనుకబడిన తరగతులు, అనుసూచిత కులములు, అనుసూచిత జనజాతులు అల్ప సంఖ్యాక వర్గముల వారికి ఆర్థికంగా, సామాజికంగాను పురోగతిని కలిగించడానికి కృత నిశ్చయంతో ఉన్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాక వర్గముల వారికి సమానమైన లేదా మరింత మెరుగైన అవకాశాలు సమకూర్చడానికి భారత రాజ్యాంగ లక్ష్యాలను నెరవేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వము సంకల్పించింది.

ఈ వర్గముల వారు వెనుకబడి ఉండటానికి ప్రధమ కారణం వీరు ఆర్థికంగా తగినంత మంది లేకపోవడమేనని ప్రభుత్వము గట్టిగా విశ్వసిస్తున్నది. అందుచేత సాధ్యమైన అన్ని మార్గాల ద్వారా వీరికి అవకాశాలు సమకూర్చడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతగా ఉన్నది.

అందుచేత, ప్రభుత్వము పైన పేర్కొనబడిన తరగతుల వారికి నామనిర్దేశిత ప్రాతిపదికపై కాంట్రాక్టు పనుల మరియు సర్వీసు కాంట్రాక్టులలో 50 శాతం రిజర్వేషన్ సమకూరుస్తున్నది. తద్వారా సమాజంలోని ఈ వర్గము వారికి ఆర్థిక పురోగతి చేకూరగలదు.

ఈ బిల్లు పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

ఎమ్. శంకర నారాయణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1(3), 7 మరియు 9 అందులో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీ చేయడానికి మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చడానికి ప్రభుత్వానికి ప్రాధికారమిచ్చుచున్నది. ఆ విధముగా చేయబడిన అన్ని అధిసూచనలు నియమములు చాలా వరకు ప్రక్రియాపరమైన స్వభావము గల విషయాలకై ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షములో ఉంచవలెను. మరియు అవి శాసనమండలిచేయు ఏవేని మార్పులకు లోనై ఉండును. కనుక, ప్రదత్త శాసన నిర్మాణానికి సంబంధించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయాల కొరకు ఉద్దేశించబడినవి.

ఎమ్. శంకర నారాయణ,
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (నామనిర్దేశంపై ఇచ్చిన పనుల కాంట్రాక్టులు మరియు సర్వీసు కాంట్రాక్టులలో బిసిలు, ఎస్‌సిలు, ఎస్‌టిలు మరియు అల్ప సంఖ్యాకులకు 50 శాతం రిజర్వేషను) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన మీదట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**ఎమ్. శంకర నారాయణ,**
వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఐ/సి).

----- x -----

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Amaravati.